## నల్గొండలో పట్టణంలో గొప్పగా ప్రారంభం కానున్న రాయల్ శుభోదయ హౌసింగ్ పేస్ 3

### -అతి తక్కువ ధరలో ఇంటి యజమానిని చేస్తున్న రాయల్ శుభోదయ హౌసింగ్ పేస్ 3




**నల్గొండ ప్రజా స్వేచ్ఛ**
ఈరోజు నల్గొండ పట్టణంలో మేళ్ల దుప్పలపల్లి రోడ్డు యందు కాలుష్య రహిత మరియు మంచి ఆహ్లాదకర వాతావరణంలో పూర్తి వాస్తుతో రాయల్ శుభోదయ హౌసింగ్ కాలనీ పేస్ 3 వెంచర్ను ప్రారంభించటం జరుగుతున్నది. ఈ యొక్క వెంచర్ను ఎంతో అనుభవం గలవారు సరసమైన ధరలకు అందిస్తున్నారు. రాయల్ శుభోదయ వెంచర్లో తక్కువ ధరలో విశాలమైనటువంటి ఇండ్లు నిర్మించటం జరుగుతున్నది. ఈ యొక్క వెంచర్ డిటిసిపి ఆర్ఈఆర్ఏ అనుమతి పొందిన లే అవుట్ చేయడం జరిగినది. వెడల్పు రోడ్లు, బీటీ రోడ్లు, అండర్ డ్రైనేజీ, ఓహెచ్ఎస్ఆర్ ద్వారా నీటిని సప్లై మరియు కృష్ణ వాటర్ కొరకు పైప్ లైన్ వేయటం, ఎంట్రెన్స్ ఆర్చి, రోడ్ల వెంట చెట్లు నాటుట, వీధి విద్యుత్ దీపాలు, రోడ్లు డైరెక్షన్ సూచికలు చిల్డ్రన్స్ ప్లే గ్రౌండ్ వాలీబాల్ షటిల్ కోర్ట్, వాచ్మెన్ రూము, మూడు పార్కులు, ఈ యొక్క వెంచర్ నందు ఇల్లు కట్టుకోవాలంటే లోన్స్ సౌకర్యం కలదు రాయల్ శుభోదయం ఫేస్ టు ప్రతిష్టాత్మకంగా ఎంతో అనుభవజ్ఞులైనటువంటి సుతార్లచే నిర్మించడం వలన అభివృద్ధి చెందుతూ ఉన్నటువంటి ప్రాంతాలలో వెంచర్ వేయడం వల్లే తక్కువ ధరలకే ఇండ్లను ఇవ్వడం వలన ప్రజలు ఎక్కువ ఆసక్తి చూపిస్తున్నారు అని ఈ యొక్క వెంచర్ యజమానులు ధీమా వ్యక్తం చేస్తున్నారు.

## ఉపాధ్యాయులే సమాజ నిర్మాతలు

### రాష్ట్ర ప్రణాళిక సంఘం జిల్లెల చిన్నారెడ్డి





**గోపాల్ పేట్ ప్రజా స్వేచ్ఛ**
సమాజ నిర్మాణంలో ఉపాధ్యాయులదే కీలక పాత్ర అని రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు జిల్లెల చిన్నారెడ్డి అన్నారు. శనివారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడిగా సేవలందిస్తున్న రమాకాంత్ పదవీ విరమణ సన్మాన సభకు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 36 సంవత్సరాలు ఉపాధ్యాయ విధి నిర్వహణలో అంకితభావంతో పనిచేసి గోపాల్ పేట్ జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడిగా పనిచేసి విద్యార్థులు, గ్రామస్థుల మన్ననలు పొంది పదవీ విరమణ చేయడం గొప్ప విషయంఅని తెలియజేశారు. విద్యార్థుల మేధాశక్తిని పెంచే ఉపాధ్యాయులే సమాజ నిర్మాతలు అని అన్నారు అంకితభావంతో పనిచేసిన రమాకాంత్ ని ఆదర్శంగా తీసుకోవాలని ఉపాధ్యాయులకు సూచించారు. ఉపాధ్యాయ వృత్తిలో రమాకాంత్ క్రమశిక్షణతో స్నేహపూర్వకంగా మెలిగారన్నారు. పదవీ విరమణ పొందిన రమాకాంత్ సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని మనస్ఫూర్తిగా కోరారు అనంతరం శేష జీవితాన్ని ప్రజా సేవకు అంకితం చేయాలన్నారు. పదవి విరమణ పొందిన రమాకాంత్ దంపతులను జిల్లెల చిన్నారెడ్డి సన్మానించి పాఠశాల ఆవరణంలో మొక్కలు ను నాటారు.అనంతరం రమాకాంత్ రాసిన ఆబాల గోపాలం గోపాల్ పేట్ సంస్థానం చరిత్ర ఒకటో పుస్తకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి శ్రీనివాస్ గౌడ్, వేణచారి, డాక్టర్ భూపేష్, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ అబద్ధపు హామిలకు బుద్ధి చెప్పిన ఢిల్లీ ప్రజలు

### మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ నక్క చిరంజీవి

**ప్రజా స్వేచ్ఛ-పరకాల**



అబద్ధపు హామీలతో ప్రజల్ని మభ్యపెట్టి మోసగించిన కాంగ్రెస్కు ఢిల్లీ ప్రజలు తగిన బుద్ధి చెప్పారని పరకాల మార్కెట్ కమిటీ డైరెక్టర్ నక్క క్క చిరంజీవి శనివారం మీడియాకు విడుదల చేసిన ఒక ప్రకటనలో పేర్కొన్నారు.కర్ణాటక, తెలంగాణ ప్రజలు నమ్మి ఓట్లు వేస్తే అధికారంలోకి వచ్చిన తర్వాత ఏ ఒక్క పథకాన్ని సక్రమంగా అమలు చేయకుండా గత ప్రభుత్వాలు అమలు చేసిన కనీస సంక్షేమం కూడా పట్టించుకోకుండా వ్యవహరిస్తున్న తీరు ఢిల్లీ దాకా పాకిందన్నారు. ఈ క్రమంలోనే ఢిల్లీ ప్రజలు కర్ణాటక ,తెలంగాణ ప్రజల లాగా మోసపోకూడదని భావించారు కాబట్టే కాంగ్రెస్కు ఐదు శాతం ఓట్లు నమోదు కాలేదన్నారు. అది కాంగ్రెస్ నాయకత్వానికి, ఆయా రాష్ట్ర ప్రభుత్వాలకు చెంపపెట్టులా భావించాల్సి ఉందన్నారు. ఇప్పటికైనా ఢిల్లీ ఎన్నికలను అనుభవంగా తీసుకొని ప్రజా సంక్షేమం పట్ల రేవంత్ రెడ్డి ప్రభుత్వం చిత్తశుద్ధితో వ్యవహరించాలని నక్క చిరంజీవి అన్నారు.

## దామోదర రాజా నర్సింహా

# దళిత జాతిలో పుట్టిన పులి బిడ్డ...

### -ఆయన రాజకీయంలో ఎన్నో పదవులు చేసిన....

**ఆందోల్ ప్రతినిధి ,ప్రజా స్వేచ్ఛ**
అయన దళితుల కోసం చేసిన కృషి మాత్రం ప్రత్యేకంగా చరిత్ర లో నిలిచిపోతుంది. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటులో దామోదర రాజా నర్సింహా గారి కృషి అమోఘం..

**నాడు.......**
నాటి కాంగ్రెస్ ప్రభుత్వంలో దళితుల అభ్యున్నతి కోసం ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ ఏర్పాటు చేసి, చట్టబద్దత కల్పించిన ఘనత మన దామోదర రాజా నర్సింహా గారికే దక్కుతుంది.

**నేడు.....**
అనాదిగా ఎన్నో ఏండ్లుగా మాదిగలు ఏబీసీడీ వర్గీకరణ కోసం ఎంతో పోరాటం చేస్తున్నారు. ఎంతోమంది ప్రాణాలు కోల్పోయి అమరులు అయినారు. కానీ నేటి కాంగ్రెస్ ప్రభుత్వంలో రేవంత్ రెడ్డి గారి నాయకత్వంలో ఏబీసీడీ వర్గీకరణ సాధించడంలో ఎంతో కీలకపాత్ర పోషించారు యావత్ దళిత సమాజం తరుపున ముఖ్యంగా మాదిగ సమాజం తరుపున దామోదర రాజా నర్సింహా గారికి ప్రత్యేక ధన్యవాదాలు దామోదర రాజనర్సింహా 1958 డిసెంబరు 5న జన్మించాడు. కాంగ్రెస్ పార్టీకి చెందిన రాజకీయ నాయకుడైన రాజనర్సింహా ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రిగా పనిచేశాడు.ఆయన 2023లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో ఆందోల్ నియోజకవర్గం నుండి ఎమ్మెల్యేగా గెలిచి, 2023 డిసెంబరు 07న రేవంత్ రెడ్డి మంత్రివర్గంలో వైద్య ఆరోగ్యశాఖ మంత్రిగా ప్రమాణస్వీకారం చేశాడు. దామోదర రాజనర్సింహా 1958 డిసెంబరు 5న సిలారపు




రాజనర్సింహ, జానాబాయి దంపతులకు జన్మించాడు. ఆయన హైదరాబాద్లో ఇంజనీరింగ్ విద్య అభ్యసించిన ఆయన ఐఏఎస్ కావాలని పబ్లిక్ సర్వీస్ పరీక్షలకు కూడా సిద్ధమయ్యాడు.దామోదర రాజనర్సింహా 1989లో తన తండ్రి మాజీ మంత్రి సిలారపు రాజనర్సింహ అకాల మరణం చెందడంతో రాజకీయాల్లోకి వచ్చి 1989లో తొలిసారి మెదక్ జిల్లా ఆందోల్ నియోజకవర్గం నుంచి కాంగ్రెస్ పార్టీ తరఫున పోటీ చేసి ఎమ్మెల్యేగా ఎన్నికయ్యాడు. ఆయన ఆ తర్వాత జరిగిన ఎన్నికల్లో 1994, 1999 శాసనసభ ఎన్నికల్లో ఓటమి చెంది 2004లో రెండోసారి ఎమ్మెల్యేగా ఎన్నికై 2006లో వైఎస్సార్ మంత్రివర్గంలో ప్రాథమిక విద్యాశాఖ మంత్రిగా పనిచేశాడు. దామోదర రాజనర్సింహ 2009లో మూడవసారి ఆందోల్ ఎమ్మెల్యేగా విజయం సాధించి వైఎస్సార్, కొణిజేటి రోశయ్య మంత్రివర్గాలలో, 2010 డిసెంబరులో నల్లారి కిరణ్ కుమార్ రెడ్డి మంత్రివర్గంలో పనిచేశాడు.ఆ తర్వాత తెలంగాణ ఉద్యమ నేపథ్యంలో తెలంగాణ ప్రాంతానికి ఉప ముఖ్యమంత్రి పదవి ఇవ్వవలసి రావడంతో 2011, జూన్ 10న దామోదర రాజనర్సింహకు ఉప ముఖ్యమంత్రి పదవి లభించింది.తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం ఏర్పడిన తర్వాత 2014, 2018 ఎన్నికల్లో ఓడిపోయి, 2023 ఆగస్టు 20న కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ శాశ్వత ఆహ్వానిత సభ్యుడిగా నియమితుడయ్యాడు.తెలంగాణలో 2023లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల కోసం కాంగ్రెస్ పార్టీ ఏర్పాటు చేసిన ఎన్నికల నిర్వహణ కమిటీ ఛైర్మన్గా నియమితుడయ్యాడు.ఆయన 2023లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో ఆందోల్ నియోజకవర్గం నుండి ఎమ్మెల్యేగా గెలిచి, 2023 డిసెంబరు 07న రేవంత్ రెడ్డి మంత్రివర్గంలో వైద్య ఆరోగ్యశాఖ మంత్రిగా ప్రమాణస్వీకారం చేశాడు.దామోదర రాజనర్సింహకు 2024లో జరగబోయే లోక్‌సభ ఎన్నికల్లో డిసెంబరు 18న మెదక్ లోక్‌సభ నియోజకవర్గ ఇన్‌చార్జ్‌గా, డిసెంబరు 24న మహబూబ్నగర్ జిల్లా ఇన్‌చార్జ్ మంత్రిగా నియమించారు.2024లో లోక్‌సభ ఎన్నికల్లో మెదక్ లోక్‌సభ ఇన్‌చార్జ్‌గా ఉన్న ఆయనను మార్చి 31న జహీరాబాద్ లోక్‌సభ ఇన్‌చార్జ్‌గా మారుస్తూ తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ఇంచార్జ్ దీపాదాస్ మున్షీ ప్రకటించింది.1989లో అందోలు ఎమ్మెల్యేగా ఎన్నిక1991లో ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్2004లో వైఎస్సార్ మంత్రివర్గంలో ప్రాథమిక విద్యా శాఖ మంత్రి 2009లో వైఎస్సార్ రెండో మంత్రివర్గంలో మార్కెటింగ్ శాఖ మంత్రి2009లో కొణిజేటి రోశయ్య మంత్రివర్గంలో ఉన్నత విద్య శాఖ మంత్రి2010లో ఎన్.కిరణ్‌కుమార్‌రెడ్డి మంత్రివర్గంలో ఉప ముఖ్యమంత్రి, ఉన్నత విద్య శాఖ మంత్రి2023లో రేవంత్‌రెడ్డి మంత్రివర్గంలో వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహా తండ్రి సి.రాజనర్సింహా ఆందోల్ నుంచే 3 సార్లు శాసనసభకు ఎన్నికైనారు.

## డీసీసీ ప్రధాన కార్యదర్శి ఎండీ మజహర్ ఆధ్వర్యంలో ఘనంగా ఎమ్మెల్యే కుంభం జన్మదిన వేడుకలు





### -ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు కడుపు నిండా అన్నం పెడుతూ ఇతర విధంగా సహాయం అందజేస్తున్న ఎమ్మెల్యే

### -లాంగ్ లైవ్ ఎమ్మెల్యే కుంభం అంటూ విద్యార్థుల నినాదాలు

**భువనగిరి,ప్రజా స్వేచ్ఛ**
భువనగిరి నియోజకవర్గం ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి జన్మదిన సందర్భంగా డీసీసీ ప్రధాన కార్యదర్శి ఎండీ మజహర్ ఆధ్వర్యంలో, ప్రభుత్వ పాఠశాల లో చదివే విద్యార్థులకు నోట్ పుస్తకాలు అందజేసి పాఠశాల ఆవరణలో పూల మొక్కలు నాటడం జరిగింది. ఈ సందర్భంగా,మజహర్ మాట్లాడుతూ,ఎమ్మెల్యే జన్మదినం సందర్భంగా పేద విద్యార్థుల కు ఉపయోగపడే,కార్యక్రమం నిర్వహించాలనే సంకల్పం తో పహాడి నగర్ లో ఉన్న ప్రభుత్వ,ఉర్దూ మీడియం పాఠశాల లో చదివే విద్యార్థుల కు ఉచితంగా ,నోటు పుస్తకాలు పెన్నులు ఇతర స్టేషనరి మరియు పండ్లను పంపిణి జరిగిందని అన్నారు.అదే విధంగా పేద బడుగు బలహీన వర్గాల ఆశ జ్యోతి,అన్న అంటే నేనున్నాని ఆపదలో ఆదుకునే ఆపద్భాం ధవుడు ఎల్లప్పుడు భువనగిరి, నియోజకవర్గ నిరుపేదల కొరకు పరి తపించే నాయకుడు ఎమ్మెల్యే కుంభం ఆయురా రోగ్యాలతో సుఖ సంతోషాలతో నిండు నూరేళ్లు జీవించాలని,ఇటువంటి పుట్టినరోజు వేడుకలు మరెన్నో జరుపుకోవాలని మనసారా దీవించారు.అలాగే భవిష్యత్ లోమంత్రి పదవి రావాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమం లో వార్డు మాజీ కౌన్సిలర్ వెంకట్,నాయక్,షాదీఖానా చైర్మన్ ఎండీ ఏజాస్, ఎండీ ఆబెద్ అలీ,మాటూరి వినయ్ పాఠశాల హెడ్ మాస్టర్ ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## సేవాలాల్ మహారాజ్ జయంతిని సెలవుదినంగా ప్రకటించాలి

### -గిరిజన సంఘం ముద్దుబిడ్డ విప్లవత్ గోపాల్

**ప్రజా స్వేచ్ఛ,ఆందోల్ ప్రతినిధి**
భారతదేశంలో 15 కోట్లు గల బంజారా గిరిజనుల ఆరాధ్య దైవం బాల బ్రహ్మచారి శ్రీశ్రీశ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ ఫిబ్రవరి 15 జయంతిని దేశవ్యాప్తంగా సెలవు దినంగా ప్రకటించాలని మెదక్ జిల్లా గిరిజన సంక్షేమ సంఘం ముద్దుబిడ్డ విస్లావత్ గోపాల్ డిమాండ్ చేశారు. దేశంలో కులాల వారి మతాలవారీగా వారి వారి పండుగలకు, వారి గురువుల జయంతి కి ప్రతి ఒక్కరికి సెలవులు ప్రకటించింది,బంజారాలకు మాత్రమే సెలవు లేదు భారతదేశంలో ప్రత్యేక వేష భాష సాంస్కృతి సాంప్రదాయం గల జీవన విధానం కలిగి ఉన్నారు.



బంజారా జాతి వారు 29 రాష్ట్రాలలో ఏకైక లంబాడీ భాషలో మాట్లాడే జాతి లంబాడీ జాతి అలాంటి వారిని ఏకం చేసి బంజారాల సమాజాభివృద్ధికి కృషిచేసి బంజారాలను చైతన్యపరిచి దశ దిశ చూపి హైందవ ధర్మం గొప్పతనం విశిష్టతలను తెలియజేసిన బంజారాల మార్గదర్శి మత మార్పిడిలను అరికట్టడం క్షేత్ర ధర్మాన్ని రక్షించడం బంజారాలను భక్తి మార్గంలో నడిపించిన బంజారాల ఏకైక గురు సేవాలాల్ మహారాజ్ జయంతి సందర్భంగా దేశంలోని అన్ని తండాల్లో భవాని మాత, సేవాలాల్ మహారాజ్ ఆలయాల వద్ద సాంస్కృతి సాంప్రదాయాలతో పెద్ద ఎత్తున మహా బోగ్ బండార్ పూజాలను నిర్వహించుకుంటారని అట్టి రోజును కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సెలవు దినంగా ప్రకటించాలని గిరిజన సంక్షేమ సంగం నాయకులు విస్లావత్ గోపాల్ అన్నారు.

